# అనుగమనము

ఆనందుడు

ఆది కృష్ణపక్షము.

సాయంసమయ మయినది. నిర్గమించు సూర్యుని కాంతులు నెమ్మదిగా తగ్గుచున్నవి. కనుచీకటులు అలముకొన జొచ్చినవి. ఆకసమున కొంచెము మబ్బైన కన్పించుటలేదు. ఒకటి రెండు చుక్కలు తొంగి చూచుచున్నవి.

ఆపల్లెటూరివారందఱు దేవ-ఆలయమున సాయం దేవ-పూజకై వేచియుండిరి. అర్ధనగ్నులును, ఆటల నుండి క్రమ్మరువారును, ఆగుపిల్లలు ఆటకు రాదొడగిరి. పిల్లలు కొందరు ఢంకా కొట్టు కఱ్ఱ కొఱకు పోరాడదొడగిరి; కొందరుపిల్లలు కే గంట కొఱకు-. పూజ అయిన పిదప కొబ్బరి, బెల్లమును, తీర్థము దొరకు ననుసంతసమున గంతు లిడదొడగిరి. పూజారి ఇంకను నూతికడ స్నానము చేయుచుండెను. కావ గర్భగుడి మూయబడియుండెను. పెద్దలు పిల్లలతో దేవదర్శనమునకై వేచియుండిరి. బయట ప్రశాంతముగ నుండెను. చీకటి పడుచుండెను.

"ఈ సాయంకాలము చాల మందముగా నున్నదే!" అని ఒకడు అప్రశాంతతను భేదించుచు నుడివెను.

"సూర్య బింబము తేజోహీనముగా నున్నదే!" అని మఱియొకడనెను.

"కలి, కలియుగము" అని ఇంకొకడనెను.

"..........ఇప్పు డీ విగ్రహము కాంతిరహితము! పది సంవత్సరముల క్రింద విగ్రహ పరివేషము దీప్తుల నుండెడిది!" అని మఱియొకడనెను.

ఇటులసంభాషణము మందముగా నడచుచుండెను. అప్పు డొకపురుషు డామార్గమున వచ్చుచుండెను. అతని నొక స్త్రీ అనుగమించుచుండెను. అతని మొల నొక కత్తి యుండెను; చేత నొక కఱ్ఱ. ఆమె నెత్తిని యొక మూట యుండెను. చూచిన తోడనే అతడెవ డైనది గ్రహించుట కష్టము. కాని, ఆమె రాజపుత్ర స్త్రీ యని నడకను బట్టి, వేషమును బట్టి గ్రహింప వచ్చును.

ఆ గుంపు అతనిని సమాకర్షింపలేదు. వారి నడక సాగుచునే యుండెను. ఔదార్యమున ఆయూరివా రాతని నాపి అభివందనముల నర్పించిరి, వాని నతడు మానమునసే గ్రహించి ముందుకు సాగెను. ఆ స్త్రీ, అతని ననుగమించెను. దేవాలయమున నున్న "గ్రామ-పెద్దలు" హెచ్చుచున్న కౌతుకముతోడను, ఆదరమునను, మఱియొకసారి ఆ నూతనుని పలకరించి "ఎంతవఱ" కని యడిగిరి.

"చాలదూరము వఱ" కని జవాబు.

"అయిన ఈరాత్రి ఇక్కడ ఆగరాదా"?

"నన్నెందులకు బలవంత పఱచెదరు?"

అని అతడు కోపముతోడను, అనుమానముతోడను అడిగెను.

"ఏమియు లేదు. చీకటి పడుచున్నది. కూడ నున్నది ఆడది. సాహస మెందులకు? మేము నీతోడి వారము. ఇక్కడ ఆగి భుజింపుడు" అని ఆ ఉదారు లడిగిరి. కాని అతని గర్వసముద్రమున వారి ఉదార వాక్కులు మునుకలైచినవి. "నా భుజబలమును ఎఱిగియే నే నరుగుచుంటిని. చీకటియా? అది ధైర్యవంతుని నేమియు చేయజాలదు. ఇంతవఱకు నాకు తగిన వారెవరును దొరకలేదు" అని ప్రత్యుత్తరము.

"వాని కర్మము వానిది పోనిండు" అని గుంపులోనుండి మెల్లగా నొక డనెను. ఆ రాజపుత్రుడు దండకర్తె యగు తన సహచారిణితో త్రోవ బట్టెను.

## ౨

వా రాపల్లెను వీడిరి. నిర్మానుష్యము. అంధకారావృతము. ఆ చీకటిని ఛేదించుకొని రాజ పుత్రుడు ముందరుగుచుండెను. సాయం పూజానంతర ఘంటా ధ్వనులు దూరమునుండి వినవచ్చుచుండెను. దూరపు గుడిసెల నున్న దీపములు "మినుకు మినుకు" మనుచుండెను. చీకటిలో నొక దయ్యమును కనుగొన్నట్లు కుక్కలు మొఱుగసాగెను.

హఠాత్తుగా వారికి టింగు టింగు మను చిఱు మువ్వల ధ్వని వినబడెను. రాజపుత్రుడు దానిని లక్షింపలేదు. ఆయన తిరిగి చూడకుండ నుండలేక పోయెను. చూచిన తోడనే ఆమె కాశ్చర్యానందములు కలుగ జేయుచు 'సానో పారగ్రామ'—మది ఆయన పుట్టిల్లు—"పోస్టల్ రన్నర్" అగపడెను. అతని నెత్తిన మూట యుండెను. చేత చిఱు మువ్వలు నినుప కొన యున్న కఱ్ఱను పుచ్చుకొని యుండెను. భుజమున చినిగిన ఒరలోనున్న కత్తి ఒకటి వ్రేలుచుండెను. జాటో— అతని నట్లు పిలిచెడివారు— విధిని క్రమబద్ధుడు; ఊరివారికి వారి బంధుగుల కడనుండి వచ్చు ఉత్తరముల తొందరగా నందజేయ వలెను. కాదు. అలసించిన జీతమున కోత. అంత, అతడు, రాజపుత్రి శ్రీని కలసికొనెను. పరస్పర కుశల ప్రశ్నము లయినవి. పిదప తన తల్లి దండ్రుల క్షేమము నడిగినది. పుట్టిన మెట్టనుండి వచ్చిన మాతనుడుగూడ స్త్రీకి సోదర తుల్యుడు. కాన వారు మాటలాడుచు నడుచుండిరి.

వెనుకబడుచున్న భార్యను కనుగొన నాతడు వెనుకకు దిరిగెను.— అనుమానమున అదేమి! ఆమె నూతనునితో మాటలాడుచున్నది! సిగ్గు లేమి— ఆపెను కోపమున కొట్టి తిట్ట సాగెను.

"మతీ..... అతడు సోదర సమానుడు. పోస్టల్ రన్నరు. నాపుట్టిన ఊరగు సానో..." అని ఆపె గొణిగెను. 'నోరు మూసుకొనుము. నాకు తెలునును' అని అతడు పలికి జాటో నిట్లు బెదిరించెను. ఇది ఎవరితోడనో తెలిసికొనుము"

"నీయిష్టము" అని పలికి జాటో వడి తగ్గించెను. వెనుబడెను. రాజపుత్రదంపతులు పోసాగిరి.

3

వారరిగి ఒక యిరుకుపుంతను జేరుకొనిరి. పుంతకు రెండుప్రక్కల చొరవీలులేని ముళ్ళపొదలు. అచ్చట చీకటి భీకరత్వమునకు సాయమొనగెను. ధైర్యమున రాజపుత్రుడు ముందునకు సాగెను. పుంత మధ్యను చేరుకొను సరికి పన్నిద్దరు చోరులు పొదనుండి వచ్చి రాజపుత్రునితో "కత్తి క్రిందనుంచుము" మనిరి. రాజపుత్రుడు కోపమున వారిని తిట్టెను. అతడు చేయగలిగిన దంతియె. దొంగలు కత్తిని లాగుకొనిరి. దూరమునకు గొనిపోయి కాలుసేతుల గట్టి వైచిరి.

"నీనగలను తీసి ఇమ్ము" అని ఆ యువ నడిగిరి. ఒకటొకటిగా ఆమె నగలను తీయజొచ్చెను. సుందరతరములగు ఆరమణీమణి శరీర భాగములు వారికి కనబడ జొచ్చినవి. యౌవన ప్రోజ్జ్వలము ఆయువ సౌందర్య మాతమమును ఛేదించెను. వారి మనస్సులు వివశములయినవి. పదగ జొచ్చిరి. ఒక అడుగు ముందరకు వైచి రామెను ముట్టి. ఆమె నిగ్రహించి ధైర్యమున నిలబడెను.

"దానిని........."అని వారరచిరి.

ఆపె నిస్సహాయురాలు. పతిముద్రితనథమున దనవిలోకనముల బరపెను. సాయ మపేక్షించుచున్న ఆపె కానందము కలుగ జాటో మువ్వల సవ్వడి— "జాటో సాయము సాయము"అని ఆయువ అరచెను. "ఎవరు" అనుచు ఒర తీసిన కత్తితో జాటో ప్రవేశించెను. వారి ప్రయత్నమునకు భంగము వాటిల్లినది. కఱ్ఱలను దొంగలు ప్రయోగించిరి. వారిని కత్తి త్రిప్పుచు ఎదుర్కొనెను జాటో. సాహసము! అతడొక్కడు! వారిలో కొందరిని మట్టు పెట్టెను. దెబ్బలు నెత్తిన బడుచుండెను. కాని వాని నతడు లక్షించుట లేదు. ఆపె బిగ్గరగా నరచజొచ్చెను. ప్రాణభయమున మిగిలినవారు పాఱ జొచ్చిరి. జాటో అలసిపోయెను. భరింపరాని బాధ. అతడు నేల గూలెను. ప్రాణము లాతని వీడెను.

ఆయువ తనభర్తను బంధమునుండి విడిపించెను. "అరుగుదము రమ్ము" అని ఆత డనెను.

"ఎక్కడకు, పిరికిపందా! సిగ్గులేదా? అతడు ఒక నిమేష మాత్ర పరిచయమునకే [illegible]కు ప్రాణత్యాగ మొనర్చినాడు. నీవో— నాథ ర్తవు— నీ

ప్రాణ రక్షణయే చూచుకొంటివి. రాజ పుత్రా! పొమ్ము. కాకికిని అంచకును సఖ్యమా? నా రక్షకుని నే వరించెదను." ఈమాటల నామె కాదు పలికినది. చలించిన ఆయమ హృదంతరము.

"నీకంటె అందకత్తె యగు తరుణిని పెండ్లి యాడెదను" అని వివేక హీనుడగు ఆరాజపుత్రుడు పలికి కటికచీకటిలో నొంటిగ ఆమెను వీడి యేగెను.

ఆరాత్రి అంతయు, ఒంటిగా ఆనిర్జన ప్రదేశమున గూర్చుండి జాటోతల తొడ నిడికొని కడపెను.

ఉదయ మగుటతోడనే చితి నొకదానిని తయారు చేసి జాటోనిడి ప్రక్కన తాను పరుండెను. సాయంకాల మగు సరికి ఏమియు మిగులలేదు. బూడిదయు కణకణ లాడు నిప్పులును.

* * * * *

ఇప్పటికిగూడ, జాటో, ఒక స్త్రీ మానసంరక్షణ సేయ ప్రాణముల కోల్పోయిన ప్రదేశమున, కృతజ్ఞతాసూచకముగా ఆయమ తన జీవితమును మానరక్షకుని కర్పించిన ప్రదేశమున, జాటో స్మృతికి చిహ్నముగా నొక రాతికట్టడమును, ఆతరుణీమణి స్మృతికి చిహ్నముగా నొక రాతితో చెక్కబడిన చేయియును నిలచియున్నవి.

—సౌరాష్ట్రదేశీయకథానువాదము.

## వసంతాలాట

అధికార్ల సూర్యనారాయణరావుగారు, బి.ఏ.బి.ఎల్.,

నాతో వసంతంబు
లాడెనే, సీత,
నాతో వసంతంబు
లాడెనే॥
చిన్ని చేతులలోన
గిన్నె నొక్కటి పూని
లేతచూపులతోడ
నాతో వసంతంబు। నాతో వసంతంబు॥
కంటె కాసులపేరు
ఘల్లుఘలుమనుచుండ
చేతుల విసరుచు
నాతో వసంతంబు ॥నాతో॥
మధుపర్కము రైక
మరి మరి తడియంగ
నగవు మోమున నిల్పి
నాతో వసంతంబు ॥నాతో॥
వలపు చెక్కుల పైని
పడిన బిందువు లూర్చి
నడుము బిగించుచు
నాతో వసంతంబు॥ నాతో॥
ఎరుపు వలువల తోడ
నరుణరాగము జల్లు
నూతన రవి వోలె
నాతో వసంతంబు ॥నాతో॥
వసంత మెగయంగ
వలపు పెరుబుకంగ
చేతితో, మనసుతో,
నాతో వసంతంబు॥ నాతో॥